విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5 శ్రీ సత్యసాయి
ఆదివారం 20 జూలై 2025

# అభివృద్ధికి కాదు అవినీతికి మేము వ్యతిరేకం

- నగర అభివృద్ధికి మంజూరై రద్దైన 211 పనులకు బాధ్యులు ఎవరు.
- ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రశ్నించిన మేయర్ మహమ్మద్ వసీం




అనంతపురం, జూలై 19 (అనంతప్రభ)

నగర అభివృద్ధికి కాదు అవినీతి,అక్రమాలకు మేము వ్యతిరేకమని నగర మేయర్ మహమ్మద్ వసీం స్పష్టం చేశారు. తన క్యాంపుకార్యాలయంలో శనివారం నగర మేయర్ మహమ్మద్ వసీం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ యేడాది పాలనలో చెప్పుకోవడానికి చేసింది ఏమి లేక పదే పదే అసత్య ప్రచారాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు.టీడీపీ నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలు ప్రశ్నిస్తారన్న భయంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర అభివృద్ధికి మేయర్ అడ్డుపడుతున్నారంటూ కొత్త రాగం అందుకున్నారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ పాలకవర్గం నగర అభివృద్ధికి కోసం రూ.59 కోట్లతో 450 పనులకు ఆమోదం తెలిపిందని,మీరు నగరంలో భూమి పూజలు చేస్తున్న పనులు కూడా మేము ఆమోదం తెలిపినవేనని గుర్తించాలన్నారు.నగర పాలక సంస్థలో 50 మంది సభ్యులు ఉంటారని మీరు ఎక్స్ అఫిషియో సభ్యులు మాత్రమేనన్నారు.అదే విధంగా రూ.19.06 కోట్లతో 211 పనులకు టెండర్లు పిలిచి అగ్రిమెంట్ కూడా అయిన పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేశారని వీటికి బాధ్యులు ఎవరని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. నగర ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న ప్రతి రూపాయి వృధా కాకుండా బాధ్యతాయుతంగా ఖర్చు చేయాలన్నదే మా పాలకవర్గం లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు.నగర అభివృద్ధితోపాటు డివిజన్ ల పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుంటామని మీ పార్టీలో చేరిన 3 కార్పొరేటర్లను అడిగినా చెపుతారన్నారు.నేటి స్టాండింగ్ కమిటీ సమావేశంలో సైతం నగర అభిరుద్ధికి సంభందించి రూ.9.29 కోట్లతో చేపట్టనున్న 39 పనులతోపాటు నగరంలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం 3 చోట్ల నగర పాలక సంస్థ స్థలాలను విద్యుత్ శాఖకు కేటాయించేందుకు సమావేశంలో ఆమోదించామన్నారుఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్య ప్రచారాలు మాని అభిరుద్ధిపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర అభిరుద్ధి కోసం నగర పాలక సంస్థ సాధారణ నిధులు కాకుండా ఒక్క రూపాయి రాష్ట్ర నిధులు తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి డంపింగ్ యార్డ్ ను నారాయణ పురం పంచాయతీకి మార్చాలని చూశారని,ఎన్నికల కోడ్ మూలంగా అప్పట్లో ఆ పక్రియ ఆగిపోయిందన్నారు.అయితే ప్రస్తుతం అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతుంటే స్థానికులు వ్యతిరేకిస్తుంటే వారితో ఎమ్మెల్యే మాట్లాడాల్సింది పోయి మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అడ్డుకుంటున్నారని టీడీపీ నేతలు మాట్లాడటం సమంజసం కాదన్నారు.సమావేశంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ,శ్రీనివాసులు,కమల్ భూషణ్,వైసీపీ నాయకులు కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు

## మురళీ నాయక్ త్యాగానికి నివాళిగా "దేశం కోసం మనలో ఒక్కడు"



అనంతపురం, జూలై 19 (అనంతప్రభ)

అనంతపురం ఆపరేషన్ సిందూర్ లో మన దేశం కోసం వీరోచితంగా పోరాడిదేశం కోసం తమ ప్రాణాలు అడ్డు పెట్టి భారత మాతా ముద్దుబిడ్డకన్ను ముసిన కి.శే. మురళీ నాయక్ యుద్ధంలో తమ దైర్యా సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకునిసైన్యం లొ విరోచ్చితంగా శత్రు దేశం యుద్ధంలో పోరాడిన తమ ధైర్యా సాహసాలను తెరకెక్కించిన చిత్రం "దేశం కోసం మనలో ఒక్కడు యువ సంచలనం గోపివర్మ తెరకెక్కించిన ఈచిత్రం ఇండిపెండెంట్ చిత్రాన్ని ప్రసాద్ (బాబి) నిర్మించారు. కోటేశ్వరరావు. రాజశేఖర్, కృష్ణవేణి, నాగరాజు, శ్వేత, సింధు, నాగబాబు,నవీన్ కుమార్ జ్యోతి. రాజు తదితరులు నటించారు. ఈ చిత్రాన్ని హైద్రాబాద్ ప్రసాద్ లాబ్ లో జులై 19న లాంఛనంగా విడుదల చేశారు.

ఈ సందర్భంగామీడియా సమావేశం ఏర్పాటు చేసిన విడుదల వేడుకలో ప్రముఖ నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, డి.ఎస్.రావు. శ్రీమతి గిడుగు కాంతి కృష్ణ ప్రముఖ రాజకీయ నాయకులు గట్టు రామచంద్రరావు, సీనియర్ పాత్రికేయులు అక్కినేని శ్రీధర్, ధీరజ అప్పాజీ, జూనియర్ రాజశేఖర్ పాల్గొని, గోపివర్మ ను అభినందించారు. దర్శకుడిగా అతనికి ఉజ్వల భవిష్యత్ ఉందని పేర్కొన్నారు.

పెట్టిన పెట్టుబడిలో ఒక్క రూపాయి కూడా వెనక్కి వచ్చే అవకాశం లేదని తెలిసి కూడా, దేశం కోసం ప్రాణా త్యాగం చేసిన మురళీ నాయక్ పై అమితమైనప్రేమ అనురాగం ఆరాధనతో ఈ చిత్ర నిర్మాణానికిసహాయ సహారాలు అందించిన ముందుకొచ్చిన నిర్మాత ప్రసాద్ కి దర్శకుడు గోపివర్మ కృతజ్ఞతలు తెలిపాడు. 'దేశం కోసం మనలో ఒక్కడు" సీక్వెల్ కూడా ప్లాన్ చేస్తున్నామని. తన దర్శకత్వంలో మొదలైన "రాయలసీమ ప్రేమకథ ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకుందని వివరించాడు. ఇంత గొప్ప చిత్రం నిర్మించే అవకాశం రావడం పట్ల నిర్మాత ప్రసాద్ (బాబి) గర్వం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి పని చేయడం. ఇందులో భాగం కావడం తమకు చాలా సంతోషంగా ఉందని నటీనటులు-సాంకేతిక నిపుణులు అన్నారు.

# మేము చేసిన అభివృద్ధి ఏ గ్రామంలో చూసినా కనిపిస్తుంది

- కనీసం మీరు చెప్పుకోవడానికి రాప్తాడు నియోజకవర్గంలో ఏం చేశారు
- వైసీపీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూటి ప్రశ్న
- రూరల్ మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



రాప్తాడు, జూలై 19 (అనంతప్రభ)

రాప్తాడు నియోజకవర్గం మేము అధికారంలోకి వచ్చాక తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి ఏ గ్రామంలో చూసినా కనిపిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి, బీ.సీ. కాలనీలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ పరిశీలకురాలు ఆదోని కృష్ణమ్మ గారితో కలసి ఆమె పాల్గొన్నారు. కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు, ఆదోని కృష్ణమ్మకు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి గురించి వివరించారు. ఏ ఇంట్లో ఎంత మందికి సంక్షేమ పథకాలు వస్తున్నాయి.. అందకపోతే కారణాలేంటి వంటి అంశాలను తెలుసుకుంటూ వారు ముందుకు సాగారు. సంక్షేమ పథకాల అమలుపై అన్ని చోట్ల మంచి స్పందన కనిపించింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని స్పష్టం చేశారు. స్థానికంగా కాలనీలో వాటర్ ట్యాంక్ వేస్టేజ్ మీరు రోడ్లమీదకుచేరి ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఏడాది కాలంలో ఒక్క చిన్నంపల్లి గ్రామంలో 2.60లక్షలతో రెండు గోకులం షెడ్లు, 4.49లక్షలతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేసినట్టు చెప్పారు. 202మందికి కోటి 13లక్షలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 174మందికి 22లక్షలు తల్లికి వందనం అందజేసినట్టు చెప్పారు. సుమారు రెండు కోట్ల రూపాయలు రుణాలు, సబ్సిడీతో వేరుసెనగ, ఉచితంగా కందులు అందజేశామన్నారు. అనంతపురం రూరల్ మండలంలో 14కోట్లతో రోడ్ల నిర్మాణాలు, కస్తురిబా పాటశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఆర్ట్స్ %డ% క్రాఫ్ట్ గదుల నిర్మాణం, 64మందికి 64లక్షల రూపాయల సీఎం సహాయనిధి, మహిళా సంఘాలకు 65.26 కోట్ల రుణాలు అందించినట్టు చెప్పారు. నియోజకవర్గంలో మేము చేసిన అభివృద్ధి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తుందని... గత ఐదేళ్లలో వైసిపి నాయకులు చెప్పుకోవడానికైనా ఏమైనా చేశారా అంటూ నిలదీశారు. రానున్న నాలుగేళ్లలో పరిశ్రమలు తీసుకొచ్చి రూరల్ మండల ప్రజలకు ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు..

## పేదలకు వరం అన్నా క్యాంటీన్లు.. ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, జూలై 19 (అనంతప్రభ)

కళ్యాణదుర్గం రాష్ట్రంలో పేదల బ్రతుకుల్లో ఆనందం చూడాలని పరితపించి వారికి కడుపునిండా పట్టేడు అన్నం పెట్టాలని నాడు నందమూరి తారక రామారావు గారు పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందిస్తే నేడు చంద్రన్న పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లు పెట్టి ఐదు రూపాయలకే కడుపు నిండా భోజనం పెడుతున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..

సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా అన్నా క్యాంటీన్లో నాయకులు, సామాన్యులతో కలసి టిఫిన్ చేసి అక్కడే స్థానికులతో మాట్లాడారు.. టిఫిన్ ఎలా ఉంటుంది, భోజనం రుచికరంగా ఉంటుందా, ప్రతి రోజు ఏమేమి పెడుతున్నారు అంటూ, ఇంట్లో ఇలాగే అన్ని రకాల వంటలు చేసుకుంటారా అంటూ టిఫిన్ చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు మూడు పూటల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను మూసేశారని దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభిచారని అన్నారు.. నాణ్యమైన భోజనం, రుచికరమైన టిఫిన్లు పెడుతూ పేదలకు వరంగా అన్నా క్యాంటీన్లు నిలుస్తున్నాయని, కళ్యాణదుర్గం పట్టణంలో వాల్మీకి సర్కిల్లో కూడా మరొక అన్నా క్యాంటేన్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తామని, ప్రతి మండలంలోను అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారని తెలిపారు.. ఇంతమంది పేద ప్రజలకు వరమైన అన్నా క్యాంటీన్లు ఏర్పాటులో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి కళ్యాణదుర్గం ప్రజలందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# ధర్మవరం సిద్దయ్యగుట్టలో శుభ్రత చర్యలు ప్రారంభం

- మంత్రిగారి ఆదేశంతో ఓల్డ్ గెస్ట్ హౌస్ పరిసరాల్లో శుభ్రత చర్యలు.
- ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం.
- ఫిర్యాదు విన్న వెంటనే పరిష్కారం చేసే దిశగా ఎన్డీఏ కూటమి బాధ్యతాయుత పాలన!
- ప్రతి సమస్యకు స్పందన ఇవ్వడమే - కూటమి ప్రభుత్వం కార్యాచరణ.
- అలా పాదయాత్రలో ఫిర్యాదు.. ఇలా పరిష్కారం - ఇది మంత్రి సత్యకుమార్ స్టైల్!.
- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం, జూలై 19 (అనంతప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇటీవల నిర్వహించిన ప్రజాసంక్షేమ పాదయాత్రలో భాగంగా సిద్దయ్యగుట్ట ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఓల్డ్ మున్సిపల్ గెస్ట్ హౌస్ పరిసరాల నుంచి విషసర్పాలు బయటకు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈరోజు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పర్యవేక్షణలో, మున్సిపల్ కమిషనర్ శ్రీ ప్రమోద్ కుమార్ సమన్వయంతో, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి పెద్ద ఎత్తున శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. చెత్త కుప్పలు, వదిలివేసిన పొదలను తొలగించి, ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-% ప్రజల భద్రత మనకు ముఖ్యం. మంత్రి పాదయాత్రలో వచ్చిన ప్రతి ఫిర్యాదిపై స్పందించడమే కాదు, పరిష్కారం కూడా అందించాలన్నదే మా లక్ష్యం. ఈ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేసి, భవిష్యత్తులో విషసర్పాల బెడద లేకుండా పార్క్గా తీర్చిదిద్దుతాం. వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేస్తాం, అని తెలిపారు. అలాగే ప్రజా సమస్యలను నేరుగా విని, తక్షణమే చర్యలు తీసుకుంటున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజాపాలనకు ధర్మవరం ప్రజలు అభినందనలు తెలుపుతున్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, డి ఈ వీరేష్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేష్, మైనార్టీ నాయకులు నబి రసూల్, ఎన్డీఏ కూటమి నాయకులు పురుషోత్తం గౌడ్, రాజారెడ్డి, గిరిరాజు నగేష్, అడ్డగిరి శ్యామ్, సోమ్లా నాయక్, ఓం ప్రకాష్, డిష్ రాజు, చిన్న లింగమయ్య, గంగాధర్, మహిళా నాయకురాలు జగ్గా నాగరత్నమ్మ, మహాలక్ష్మి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## ఋషి శృంగ మహాముని రంగరాయ అన్నదాన కార్యక్రమం



శింగనమల, జూలై 19 (అనంతప్రభ)

శింగనమల మండలం శింగనమల క్రాస్ సమీపంలో శ్రీ ఋషి శృంగ మహాముని రంగరాయ లా వారి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జక్కల రామ్ చరణ్ యాదవ్

ఈ సందర్భంగా జె రాంచరణ్ యాదవ్ మాట్లాడుతూ సింగనమల క్రాస్ ను రంగ రాయల సర్కిల్ గా పేరు మార్పు చేయాలని అలా అని శ్రీ ఋషి శృంగా మహాముని మరియు శ్రీ రంగరాయల వారి విగ్రహం ఏర్పాటు కు ప్రజలు ఆదరణ ఉందని తెలిపారు అలాగే ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి దృష్టికి సింగనమల క్రాస్ మరో కొమ్మ సమీపంలో చెరువు నిర్మించిన రంగరాయలు మరియు శ్రీరాముడు పుట్టుకకు కారణమైన మహాముని శ్రీ ఋషి శృంగ మహాముని వారి విగ్రహ ప్రతిష్టకు కావాల్సిన స్థలం కేటాయించాలని అన్నారు.

దశరథ మహారాజు కు సంతానం కోసం సింగనమల నుంచి అయోధ్య కి వెళ్లి యజ్ఞం చేయడం వల్ల ఆయనకి సంతానం కలిగి రాముడు జన్మకు కారణమైన మహనీయుడు చరిత్రలో లేకుండా కనుమరుగైపోయారని అన్నారు

అలాంటి మహనీయుడు మన సింగనమల లో జన్మించడం మనం చేసుకున్న అదృష్టమని అన్నారు అలాంటి మహనీయుని విగ్రహ ప్రతిష్ట చేయడం వల్ల ప్రజలకు ఆయన చరిత్ర తెలిసే అవకాశం ఉందని అన్నారు

ఈ అన్నదాన కార్యక్రమానికి బోయ కొట్టాల సంజీవులు శనివారం నిత్యవసర సరుకులు అందజేసే కార్యక్రమంలో పాల్గొని స్వామివారి పాత్రకు కృపలైనారు వారిని వారి కుటుంబ సభ్యుల్ని ఆ దేవుడు ఎల్లవేళలా పరిరక్షిస్తూ ఉంటారని కె రామ్ చరణ్ యాదవ్ తెలిపారు

ఈ కార్యక్రమానికి సహకరించిన వారు చిన్న జలాలపురం మునెప్ప బండమీద పల్లి రవి సింగనమల బాలకృష్ణ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారురామ్ చరణ్ యాదవ్ ముంత గంగరాజు నారాయణస్వామి ప్రకాష్ నరసింహ మధు మసాజ్ నాగేంద్ర సూరి రాజు,లక్ష్మయ్య,రుషింగులు,శేఖర

AP 4PG 20 07 2025 SUNDAY qxp_Layout 1 19-07-2025 10:16 PM Page 2



## ఘనంగా భాగవత సప్తాహ శ్రవణ పఠన యజ్ఞం



శింగనమల, జూలై 19 (అనంతప్రభ)
అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం నందు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మేంద్ర స్వామి ఆధ్వర్యంలో ఘనంగా భాగవత సప్తాహ పఠన శ్రవణ యజ్ఞం అంగరంగ వైభవంగా జరిగింది. భాగవత సప్తాహం ఏడు రోజుల పఠనం చేశారు. అనంతరం శ్రీకృష్ణుని పల్లకిని గ్రామ పుర విధుల గుండా ఊరేగింపు చేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాగవతం చదవడం వినడం ద్వారా ప్రజలలో అనేక మార్పులు వస్తాయి లోక కళ్యాణార్థం వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు సిరులు కురుస్తాయి అంతేకాకుండా సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకు వెళ్తూ వచ్చే భావితరాలకు కనువిప్పు చేసే విధంగా హిందూ ధర్మాన్ని పాటించాలన్నారు భాగవత సప్తాహం వల్ల సమాజంలో ఉండే చెడు తొలగిపోయి మంచి జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలోభాగవత సప్తాహ అధ్యక్షుడు చిన్న సుబ్బయ్య నరేంద్ర బయన్న నారాయణప్ప ఏలప నాయుడు మరియు భక్తాదులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పల్లకి సేవ



ఉరవకొండ , జూలై 19 (అనంతప్రభ)
జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాకె రమేష్ బాబు, అర్చకులు ద్వారకనాథ శాస్త్రి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్బంధంలో ముగ్గురు యువకులు



ఉరవకొండ , జూలై 19 (అనంతప్రభ)
ఉరవకొండ మండలం లోని బూదగవి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులను పోలీసులు అక్రమంగా నిర్బందించారు. మొహరం పండుగ సందర్భంగా వీరు అగ్ని గుండం చుట్టూ వీరు ప్రతిపక్ష ఫోటో పట్టుకొని చిందులు వేశారనే ఆరోపణలున్నాయి. అయితే అధికారు పార్టీకి చెందిన కార్యకర్తలు సైతం చిందులు వేశారు. పదిహేను రోజుల క్రితం జరిగిన సంఘటన ఇది. అయితే ముగ్గురు యువకులను అక్రమంగా ఉరవకొండ పోలీసులు నిర్బందించారు. వీరిపై ఎలాంటి కేసు నమోదు చేయలేదు. పైగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్న ఆహార పానీయాలు లేకుండా ఇబ్బందులకు గురిచేశారు.

అరెస్ట్ చేసిన 24 గంటలలోపు మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచాల్సి ఉండగా వ్యక్తుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారంటూ బాధితులు గగ్గోలు పెట్టారు

## కీచక లెక్కలు మాస్టర్ సతీష్ కు తల్లిదండ్రులు దేహశుద్ధి



ఉరవకొండ , జూలై 19 (అనంతప్రభ)
విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువు విద్యార్థినిల పట్ల వెకిలీ చేష్టలు వికృతి చేష్టలు ఓ గురువుకు తల్లిదండ్రులు దేహశుద్ధి చేశారు.

నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం, పెద్ద హొతూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లెక్కలు మాస్టారుగా సతీష్ పనిచేస్తున్నారు. 8, 9,10 తరగతుల్లో చదివే విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవారు. విద్యార్థులు గురువు కదా అని సహించారు. ఆ సహనం కూడా హద్దు మీరింది. విద్యార్థులు వెళ్లే వాష్ రూమ్ లో నక్కినక్కి చూసేవారు. అతని ప్రవర్తన పట్ల విసిగి వేసారి పోయిన ఆయా తరగతుల విద్యార్థినులు తమ తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. దీంతో తల్లిదండ్రులు శనివారం పాఠశాలలోకి వచ్చి సతీష్ కు దేహశుద్ధి చేశారు. పాఠశాలకు మాయని మచ్చ తెచ్చారని ఆరోపించారు. అంతేకాకుండా అతనిపై వజ్రకరూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు లెక్కలు మాస్టర్ సతీష్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు

## నలుగురు పేకాట రాయుళ్లు అరెస్టు
## రూ. 60,400 నగదు, 11 ద్విచక్రవాహనాలు స్వాధీనం ....



అనంతపురం, జూలై 19 (అనంతప్రభ)
జిల్లా ఎస్పీ శ్రీ పి జగదీష్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం యు.పి.ఎస్ పోలీసులు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. సీఐ యువరాజు ఆధ్వర్యంలో పోలీసులు పక్కా రాబడిన సమాచారంతో ఐదుకల్లు రోడ్డు సమీపంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై దాడులు చేపట్టి రూ. 60,400 నగదు, 11 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు.

## ఆర్డిటి సేవల కోసం పోస్ట్ కార్డుల ఉద్యమంతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు లేఖ




కూడేరు, జూలై 19 (అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని శనివారం రోజున పోస్ట్ కార్డు ఉద్యమ కార్యక్రమంలో భాగంగా కూడేరు శ్రీ వాణి స్కూల్ మరియు శ్రీ సంగమేశ్వర స్కూల్, కరుట్లపల్లి జడ్పీ హైస్కూల్ , నందు నందు విద్యార్థి విద్యార్థి విద్యార్థులచే 273పోస్ట్ కార్డులతో మన దేశ హోం మంత్రివర్యులు అమిత్ షా కు ఆర్డిటి పరిరక్షణ జేఏసీ సమితి సభ్యులు మరియు స్వచ్ఛందంగా విద్యార్థి విద్యార్థినీలు ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలంటూశనివారం రోజున జాబు కార్డులలో కేంద్రానికి లేఖ రాశారు. ఆర్డిటిని పరిరక్షించుకుందాం అనే నినాదంతో జిల్లా మొత్తం ఒక లక్ష పోస్ట్ కార్డులను వ్రాయాలనే తలంపుతో అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్ కార్డులను రాయించుటలో భాగంగా 273పోస్ట్ కార్డులను ఆర్డిటికీ ఎఫ్.సి. ఆర్.ఏ ను పునరుద్ధించండి అనే నినాదంతో భారత దేశ హోం మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తులు చేస్తు లేఖ వ్రాయించడం జరిగింది. ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధించి పేద ప్రజలను కాపాడాలని లేఖ రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరట్లపల్లి అక్కమ్మ పద్మ లలిత, ఎస్ వి ఎఫ్ సిబ్బంది. సిబిటి లు కళ్యాణి,రమణ, నారాయణపురం ముత్యాలు,ఇప్పేరు సుబ్బరాయుడు జయపురం సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు

## జల్లిపల్లి జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో క్లస్టర్ స్థాయి కాంప్లెక్స్ సమావేశం




కూడేరు, జూలై 19 (అనంతప్రభ)
కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం రోజున ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు క్లస్టర్ స్థాయి కాంప్లెక్స్ సమావేశం జరిగింది. సమావేశానికి కాంప్లెక్స్ పరిధిలోని 15 పాఠశాలల నుండి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులందరూ హాజరు కావడం జరిగింది. ఈ విద్య సంవత్సరంలో ఇది మొదటి కాంప్లెక్స్ సమావేశం. ఈ కాంప్లెక్స్ సమావేశాన్ని మండల విద్యాధికారి సాయి కృష్ణ, సందర్శించడమైనది. మండల విద్యాధికారి మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలను విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి నూతన బోధన పద్ధతులను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని తెలియజేశారు. సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కవిత, కాంప్లెక్స్ సెక్రటరీ వెంకట శివారెడ్డి మరియు అడివి రాజు, సిఆర్పి శివప్రసాద్ తదితరు పాల్గొన్నారు.

## గూగుడు గ్రామంలో పచ్చదనం పెంచాలి... అనంతపురం ఎంపీ శ్రీ అంబికా



అనంతపురం, జూలై 19 (అనంతప్రభ)
అనంతపురంజిల్లా, నార్పల మండలం గూగుడు గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో(ఎంజిఆరేగ్స్) క్రింద రోడ్డు కిరువైపులా మొక్కలు పెంచు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ గారు.

గ్రామంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క కచ్చితంగా నాటి, వాటిని అభివృద్ధి చేయాలని తద్వారా గ్రామం అభివృద్ధి చెందుతుందని, చల్లటి గాలి, మంచి వాతావరణం, సరైన సమయంలో వర్షాలు కురుస్తాయని ఈ సందర్భంగా ఎంపి గారు తెలియజేశారు. గ్రామస్తులు మరియు ఉద్యోగులు మొక్కలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వాల్మీకి డైరెక్టర్ ఈశ్వర్ గారు, మెడికల్ బోర్డు మెంబర్ నరసింహులు గారు, రైల్వే మెంబర్ శివప్రసాద్ గారు, ఎంపీడీవో, ఏపీడి చెన్నకేశవులు గారు, ఏపీవో, ఈసీ, టెంపుల్ ఈవో గారు మరియు ఎంజిఎన్ఆర్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీ ఆకుల ఆంజనేయులు, పిఓ ఓబులేసు, పి ఓ రాజన్న, జాఫర్ వలి, మల్లెల కుల్లాయప్ప, పూజారి నరసింహులు మొదలైన గ్రామ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తాం.. తాగునీరు అందిస్తాం.. ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, జూలై 19 (అనంతప్రభ)
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రతి ఒక్కరు గ్రామాలు, వార్డుల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. నేడు మున్సిపాలిటీలోని 22 వార్డు గరీబ్ నగర్, 23 వ వార్డు ఎస్సీ కాలనీలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మున్సిపాలిటీ పార్టీ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలతో కలసి పాల్గొనగా గ్రామస్థులు, నాయకులు ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వార్డుల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉందని, సీసీ రోడ్లు, డ్రైనేజిలు, కనీసం తాగునీరు కూడా అందించకుండా పాలన సాగించారని, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ఎస్సీ కాలనీలో డ్రైనేజిలు, సీసీ రోడ్లు వేయించేందుకు 2.30 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీలో ఇబ్బంది లేకుండా చూసామని హామీ ఇచ్చారు..కాలనీలో పేరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న భవాని అనే మహిళకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.. నర్సింగ్ చదువుకోవాలని ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని కొందరు విద్యార్థులు చెప్పగా నర్సింగ్ కళాశాలలో మాట్లాడి వారికి చదువుకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేశారు..సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.. ప్రతి వార్డులోనూ పర్యటిస్తామని తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరూ సహకరించండి






యాడికి, జూలై 19 (అనంతప్రభ)
ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ ఎంపీడీవో యాడికి ఇంచార్జ్ పంచాయతీ అధికారి శశికళ పేర్కొన్నారు. యాడికి మండల కేంద్రంలో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమములో భాగంగా యాడికి మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం నుండి సచివాలయ, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ సిబ్బందితో కలిసి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ వాడడం వల్ల భవిష్యత్తులో మానవాళికి ఏర్పడే ప్రమాదంపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శశికళ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి చెట్లు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ, మన ఆరోగ్యం భావితరాల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరూ సహకరించాలని తెలిపారు. యాడికి మండలంలో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధమని దుకాణదారులు ఎవరైనా ప్లాస్టిక్ ను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాడికి సర్పంచ్ పండు అనురాధ, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, డాక్టర్ పరమేష్, పంచాయతీ, సచివాలయ, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తాడిపత్రి 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ లో
## సాంఘిక సంక్షేమ వసతి గృహం నందు స్వచ్ఛ కార్యక్రమం



తాడిపత్రి, జూలై 19 (అనంతప్రభ)
ఈరోజు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా. 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ లోని సాంఘిక సంక్షేమ వసతి గృహం నందు స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ వసతిగృహముని శుభ్రం చేసి అలాగే పిల్లలు కూడా భాగస్వాములు చేసి శుభ్రత గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ గారు మరియు 30 వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున గారు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం
## నిర్వహించిన ప్రభుత్వ అధికారులు



కూడేరు, జూలై 19 (అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని శనివారం రోజున ఎంపీడీవో మరియు ప్రభుత్వ అధికారులు పర్యావరణ పరిరక్షణ కోసం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలగళ్ల రోడ్డు నందు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి, విద్యార్థినీలతో కలిసి జాతీయ రహదారి పై ర్యాలితో మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ ను వాడడం వల్ల కలిగి అనార్థాలను ప్రజలకు వివరించారు. స్వచ్ఛందంగా ప్లాస్టిక్ నిషేధించాలంటూ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ, ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఈఓఆర్డి రాధాకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రమాదేవి, ఐసిడిఎస్ అసిస్టెంట్ సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ సురేఖ, ఏపీవో పోలేరయ్య, పిడి అప్పలప్ప, మహిళా సంరక్షకురాలు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన తెదేపా
## రాష్ట్ర సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు



కూడేరు, జూలై 19 (అనంతప్రభ)
రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు చేతుల మీదుగా శనివారం రోజున 30 మందికి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వ సాయాన్ని అందించడానికి తెదేపా ఎప్పుడు మీ వెంటే ఉంటుందని ఆయన అన్నారు.

## ఇంటింటా "ఇది మంచి ప్రభుత్వ" కార్యక్రమంలో
## పాల్గొన్న తెదేపా నాయకులు



ఆత్మకూరు, జూలై 19 (అనంతప్రభ)
ఆత్మకూరు మండల, కేంద్రం నందు శనివారం రోజున బోయ శ్రీనివాసులు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెదేపా మండల కన్వీనర్ బోయి శ్రీనివాసులు మండల కేంద్రంలో ఇల్లు ఇల్లు తిరుగుతూ సంవత్సరకాలంలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేసిన మంచిని, చేయబోయే అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బోయ శ్రీనివాసులు, రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి, వాల్మీకి సాధికార సర్వే కందుల ఓబులపతి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు అంకె. ఆనందు, డీలర్ వస్తురీరప్ప, బూతు కన్వీనర్ మూడిండ్ల ఆది, గ్యాస్ శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ రామదాసు, కొండారెడ్డి, అక్కలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అంగర్ వల్లి దర్గాను సందర్శిన పనిద్రా. వాల్మీకి.వెంగమానాయుడు



అనంతపురం,జూలై 19 (అనంతప్రభ)
అనంతపురం ఈరోజు అనంతపురం నగరంలో యాభై వ డివిజన్ నందు పీర్ల పండుగా సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన పనింద్రా మరియు వెంగమానాయుడు ఎర్రనేలా కొట్టాల బోయనగేష్ ఈ పండుగ లో పాలుగోన్నారు.

AP 4PG 20 07 2025 SUNDAY qxp_Layout 1 19-07-2025 10:16 PM Page 3



## మెలవాయి గ్రామంలో ముమ్మరంగా తనిఖీలు, చేపట్టిన పోలీసు సిబ్బంది



మడకశిర, జూలై 19 (అనంతప్రభ)
సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఎస్పీ ఆదేశాల మేరకు మెల వాయి గ్రామంలో మమ్మరంగా తనిఖీలు, చేపట్టిన, పోలీసులు వివరాల్లోకెళితే, కర్ణాటక మద్యం గంజాయి పేకాట మట్కా కానీ ఎవరైనా పాల్పడిన ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవు, అలాగే,అలాంటి వ్యక్తుల మీద అనుమానం, ఉన్న,వెంటనే,పోలీస్ వ్యవస్థకు తెలియజేయాలని మెల వాయి గ్రామ ప్రజలకు ప్రజలకు తెలియజేశారు

## గౌరవ రాష్ట్ర హైకోర్టు జడ్జి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్పీలు



అనంతపురం, జూలై 19 (అనంతప్రభ)
అనంతపురం జిల్లాకు విచ్చేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి శ్రీ జి.రామకృష్ణ ప్రసాద్ ని ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్పీలు శ్రీ పి.జగదీష్, శ్రీమతి వి.రత్న మర్యాద పూర్వకంగా కలిశారు.

## భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా నూతన కమిటీ నియామకం



BHARATIYA JANATHA PARTY

KONAKONDLA RAJESH
BJP District President,
Ananthapuramu.

+91 9440397519
8919994668
Gmail : slvindustries92@gmail.com
19/07/2025

BJP Anantapur District President Sri Konakondla Rajesh Garu has made the following organizational appointments which comes into immediate effect

| Name | Designation | Assembly |
|---|---|---|
| P. Nagaraju | District Vice President | Anantapur |
| MP. Eswar Parasad | District Vice President | Anantapur |
| Satya Narayana Reddy | District Vice President | Rayadurgam |
| K. Adinarayana | District Vice President | Kalyandurgam |
| Maruthi Govinda Parasad | District Vice President | Anantapur |
| Muppuri Devaraju | District Vice President | Kalyandurgam |
| C. AshokReddy | District General Secretary | Anantapur |
| B. Sridevi | District General Secretary | Guntakal |
| M. Anjineyulu | District General Secretary | Tadipatri |
| Dr.P.Nagendra Babu | District Secretary | Ananatapur |
| Smt. Kavita Sharma | District Secretary | Guntakal |
| K. Malleshwari | District Secretary | Uravakonda |
| R. Chaitanya Krishore | District Secretary | Raptadu |
| B. Narayana Reddy | District Secretary | Guntakal |
| V. Arunamma | District Secretary | Rayadurgam |
| MK. Ayyanna | District Treasurer | Anantapur |
| MR.Bhimashekar | District IT Cell Convener | Uravakonda |
| B. Dinesh Reddy | District Social Media Convener | Singanamala |

K. Rajesh
District President
Bharatiya Janatha Party
ANANTAPURAMU.

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం, రాజీవ్ కాలనీ, అనంతపురం - 515 004.

అనంతపురం, జూలై 19 (అనంతప్రభ)
అనంతపురం భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన కమిటీని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ గారు అధ్యక్షతన జాబితా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండ రాజేష్ గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా పతాధికారులని నియమించడం జరిగింది ఈ రోజు నుంచి వీరు మూడు సంవత్సరాలు ఈ బాధ్యతలను నిర్వహిస్తారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్ రెడ్డి గారు, శ్రీదేవి, ఆంజనేయులు గారు, జిల్లా ఉపాధ్యక్షులుగా నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, ఆదినారాయణ,మారుతి గోవింద్ ప్రసాద్, దేవరాజ్ కార్యదర్శులుగా నాగేంద్రబాబు కవితా శర్మ ,మల్లేశ్వరి ,చైతన్య కిషోర్, నారాయణరెడ్డి, అరుణమ్మ జిల్లా కోశాధికారిగా అయ్యన్న, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ రెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ భీమ శేఖర్ లను నియమించడం జరిగింది

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



ఉరవకొండ , జూలై 19 (అనంతప్రభ)
రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్,నుంచి మంజూరైన చెక్కులను శనివారంఅనంతపురంలో 30 మంది లబ్ధిదారులకు పయ్యావుల శ్రీనివాసులు పంపిణీ చేశారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మీకు కష్టం వచ్చినప్పుడు మేము మీ కుటుంబానికి పెద్ద కొడుకులాగా నిలుస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నాం. ఆరోగ్య సమస్యల కారణంగా మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక భారం నుంచి కొంత మేర ఉపశమనం కలిగించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఈ సహాయం అందిస్తున్నాం," అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మొత్తం 11,58,176 విలువైన చెక్కులు 25 మందికి మంజూరయ్యాయి. పయ్యావుల శ్రీనివాసులు గారు ఈ చెక్కులను స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు

## "పరిసరాల పరిశుభ్రతో - సంపూర్ణ ఆరోగ్యం "



అనంతపురం, జూలై 19 (అనంతప్రభ)
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహించేటువంటి "స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం నందు ప్రాంతాన్ని శుభ్రపరచడం జరిగింది,
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారు నివసించే ప్రాంతంలో మరియు వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరిచారు,
ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారులు డా. యుగంధర్, దానారాయణస్వామి ,డా విష్ణుమూర్తి ,డా నరేంద్రరెడ్డి , హెచ్ ఈ ఈ ఓ నాగరాజు ,డెమో త్యాగరాజ్ ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,పి యం ఓ నాగన్న ,ఎన్ హెచ్ ఎం కిషోర్ కుమార్, పణి తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం జిల్లా బీసీ హాస్టల్స్ వెల్ఫేర్ డి,డి కుష్బూ కొఠారికి ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి



అనంతపురం, జూలై 19 (అనంతప్రభ)
అనంతపురం జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్లో నెలకొన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు అనంతపురం జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొటారి గారినీ వారి కార్యాలయం నందు కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు, దోమతెరలు ఇవ్వాలని అదేవిధంగా అనంతపురం నగరంలోని అరవింద్ నగర్ లో శ్రీనగర్ కాలనీలో ఉన్న బీసీ బాలురు ఇంటర్మీడియట్ డిగ్రీ హాస్టల్ విద్యార్థులకు వసతి గృహాల నుండి కళాశాలకు చాలా దూరం ఉన్నందువలన విద్యార్థులు కళాశాల చేరుకోలేక మొదటి తరగతి మిస్ అవుతున్నారు కావున ప్రభుత్వ వసతి గృహాలు దగ్గర్లో ఏర్పాటు చేయాలన్నారు బీసీ హాస్టల్ విద్యార్థులకు కళాశాలలో వసతి గృహాలు స్థానికంగా ఉండేలా నిర్మించాలని డి.డి. మేడం గారికి వినతిపత్రం అందజేశారు
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నగర ఉపాధ్యక్షులు సమీర్ నగర నాయకులు సాయి తరుణ్ హాస్టల్ విద్యార్థులు మహేష్ ప్రసాద్ అరవింద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు


## రామగిరి ఇప్పుడు ప్రశాంతంగా ఉంది..దాన్ని చెడగొట్ట వద్దు

- మీ నాయకుడి మాటలు విని కేసుల్లోకి ఇరుక్కోవద్దు
- వైసీపీ నాయకులకు రామగిరి టీడీపీ నాయకుల సూచన
- ఎమ్మెల్యే పరిటాల సునీతపై నిందలు వేయడమే మీ పనా..?



రాప్తాడు, జూలై 19 (అనంతప్రభ)
రామగిరి మండలంలో గత ఐదేళ్ల పాటు కక్షలు కార్పన్యాలు రేపారని.. ఇప్పుడు కాస్త ప్రశాంతంగా ఉందని మండల టీడీపీ నాయకులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చెప్పినట్టు విని వైసీపీ నాయకులు కేసుల్లో ఇరుక్కోవద్దని వారికి సూచించారు. మండల టీడీపీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ఎన్నో అక్రమ కేసులు పెట్టారన్నారు. కనీసం సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెట్టినా.. కేసులు పెట్టించి అరెస్టులు చేయించారన్నారు. టీడీపీ సానుభూతిపరులకు పథకాలు కూడా దక్కకుండా చేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక దాడులు జరుగుతున్నాయంటూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో మారణాయుధాలు వాహనంలో ఉంచుకొని గొడవలు చేసింది మీరు కాదా అంటూ నిలదీశారు. జగన్ రెడ్డి వచ్చినప్పుడు మీరు ఎలా ప్రవర్తించారో అందరూ చూశారన్నారు. మీకు ధైర్యం లేక ఎంపీపీ ఎన్నికకు రాలేదన్నారు. మేము దాడులు చేయాలనుకుంటే.. పరిస్థితి వేరేలా ఉంటుందన్నారు. మా ఎమ్మెల్యే పరిటాల సునీత.. గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలని మొదటి నుంచి సూచిస్తున్నారన్నారు. మేము ఎప్పుడైనా ఆవేశానికి లోనైనా ఆమె మందలిస్తుంటారన్నారు. అక్రమ కేసులు పెట్టించి.. దాడులు చేయాలనుకుంటే గ్రామాల్లో మీరు ఇంత ప్రశాంతంగా ఉండలేరని టీడీపీ నాయకులు అన్నారు..

## నిజాయితీగా సేవలు అందిస్తే ప్రజల గుండెల్లో నిలిచిపోతారు



ఉరవకొండ , జూలై 19 (అనంతప్రభ)
క్షేత్రస్థాయిలో నిజాయితీగా పార్టీల కతీతంగా వర్గాలకు అతీతంగా ప్రభుత్వ నియమాలను అనుసరించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సేవలు అందేలాగా కృషి చేస్తే ప్రజల హృదయాల్లో శాశ-్వతంగా గుర్తుండిపోతారని అలాంటి సేవలు చేయడంలోనే ఎంతో సంతోషము తృప్తి కలుగుతుందని బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్.కె కేశవ నాయక్ పేర్కొన్నారు శనివారం వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా లో బదిలీ అయిన సచివాలయం ఉద్యోగులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు అయింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ-రయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు అయిన కార్యక్రమానికి రూపా నాయక్ తండా నంగ్రేర్ నాయక్ ఎస్ కే సుబ్రహ్మణ్యం నాయక్ అధ్యక్షత వహించారు వక్తలు మాట్లాడుతూ సుదీర్ఘకాలం సచివాలయంలో వివిధ రంగాలలో అనేక సేవలందించారని ప్రతి ఉద్యోగికి బదిలీ బదిలీ విరమణ సర్వసాధారణమని అయితే ఎక్కడ విధులు నిర్వహించిన నిజాయితీ అంకితభావంతో సేవలు చేస్తే ఆదర్శవంతులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు డిజిటల్ అసిస్టెంట్ హనుమేష్

## 21న మడకశిరకు, హెూం శాఖ మంత్రివర్యులు రాక



మడకశిర, జూలై 19 (అనంతప్రభ)
మడకశిర పట్టణంలో 21న నిర్వహించనున్న సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హెూంశాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనితగారు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా హెూంమంత్రిగారు పర్యటించే ప్రాంతాలను స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిగారు పరిశీలించారు. ఆరోజు హెూంమంత్రి పాల్గొననున్న కార్యక్రమాలు, దానికి సంబంధించిన ఏర్పాట్లపై ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ స్థానిక నాయకులను ఆరా తీశారు. కార్యక్రమాలు సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులకు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ సూచించారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, జూలై 19 (అనంతప్రభ)
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం 14 వ వార్డు శంకరప్ప తోట వీదికి చెందిన కోలాట్ల నాగరాజుకు ముఖ్యమంత్రి సహాయనిధి 82 వేల రూపాయల చెక్కును వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్ తో కలసి అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు.

## పిల్లలు చెడిపోవడానికి కారణం ఎవరు ?

యాడికి, జూలై 19 (అనంతప్రభ)
పిల్లలు చెడిపోవడానికి మొబైల్ ఫోన్లు, స్నేహితులు, మీడియా కేవలం 10 శాతం మాత్రమే కానీ 90 శాతం కారకులు తల్లిదండ్రులే, పిల్లల పట్ల తల్లిదండ్రులు పాటిస్తున్న అజ్ఞానం మూఢనమ్మకాలు స్వార్థం అతిప్రేమనే వారిని చాలా వరకు బద్ధకస్తులను చేస్తున్నది వారిని నాశనం కూడా చేస్తున్నారు ఇప్పటి తరం 70 శాతం మంది పిల్లలు తల్లిదండ్రుల బండి తుడవమంటే తుడవరు. మంచినీళ్లు, పాలు, కిరాణా సరుకులు కోసం బయటికి వెళ్ళమంటే వెళ్లరు, కనీసం వారి లంచ్ బ్యాగులు, స్కూలు బ్యాగులు కూడా శుభ్రం చేసుకోరు, రాత్రి 10 గంటలలోపు పడుకొని ఉదయం ఆరు లేదా ఏడు గంటల లోపు నిద్ర లేవమంటే లేవరు, గట్టిగా మాట్లాడితే ఎదురు తిరగబడి సమాధానం చెబుతారు, తల్లిదండ్రులు మందలిస్తే వస్తువులను విసిరి కొడతారు, కొంతమంది ఆడపిల్లలు అయితే వారు తిన్న ప్లేటు కూడా కడగడం లేదు, కొంతమంది తల్లిదండ్రులకు అహం, పరువు, ప్రతిష్టలు అడ్డొస్తున్నాయి. గారాబంతో పెరిగినవారు మధ్యలో మారమంటే మారడం అసలు కుదరదు, వారిని కష్టపెట్టమని కాదు ఇక్కడ చెప్పేది కష్టం గురించి తెలిసేలా పెంచండి. కష్టం, డబ్బు, సమయం, ఆరోగ్యం విలువ తెలియకపోతే వారికి జీవితం విలువ తెలియదు. ప్రేమతో గారాబంగా మనం చేస్తున్న తప్పులవల్లే కొందరు యువత 15 సంవత్సరాలకే సిగరెట్స్, మందు, బెట్టింగు, డ్రగ్స్, దొంగతనాలు మొదలైనవి చేస్తున్నారు, మరి కొంతమంది సోమరిపోతుల్లా తయా-రవుతున్నారు. ఇలాగే ఉంటే కొంతకాలానికి తల్లిదండ్రులను కూడా గౌరవించే పద్ధతి లేకుండా పోయిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. వీటన్నిటికీ కారణం మనము మన పిల్లలను సరైన పద్ధతిలో పెంచకపోవడమే, అందుకే తల్లిదండ్రులు మారాలి ఒకసారి ఆలోచన చేయండి. కేవలం గుడికి వెళ్లి పూజలు ప్రార్థనలు చేసి మన సంస్కృతి సాంప్రదాయం అని పిల్లలకు అలవాటు చేస్తున్నాము, అది మాత్రమే కాదు సాంప్రదాయం. పిల్లలకు బాధ్యత, మర్యాద, గౌరవం, కష్టం, నష్టం, ఓర్పు, సహనం, ప్రేమ, అనురాగం, సహాయం, సహకారం, నాయకత్వం, మానసిక దృఢత్వం, కుటుంబ బంధాలు, అనుబంధాలు, దైవభక్తి, దేశభక్తి ఈ భావనలు సంప్రదాయాలు అంటే, కొంచెం కష్టమైనా సరే ఇవి తప్పక చిన్న వయసులోనే పిల్లలకు అలవాటు చేసి, వారిని ఉన్నత స్థానంలోకి తీసుకువెళ్లాలి

## చట్ట వ్యతిరేక కలాపాలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు-



అనంతపురం, జూలై 19 (అనంతప్రభ)
చట్ట వ్యతిరేక కార్యకలాపాలు మరియు నేరాల అడ్డుకట్ట కోసం ముందస్తు చర్యలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో... జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో ఆయా పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు ఈరోజు తెల్లవారుజామున నుండీ నిర్వహించి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి గంజాయి- అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, క్రైం అగనెస్ట్ ఉమెన్ , శక్తి యాప్ , డయల్ - 100, సిసి కెమేరాల ప్రాముఖ్యత, తదితర అంశాలపై అవగాహన చేశ-ారు. అంతేకాకుండా... రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. గంజాయి, కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా గ్రామాలలో తెలియజేశారు

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి
## ఈనెల 21వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

అనంతపురం, జూలై 19 (అనంతప్రభ)
మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



ఈనెల 21వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

ఈనెల 21వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

AP 4PG 20 07 2025 SUNDAY qxp_Layout 1 19-07-2025 10:16 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే ఆషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్స్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్స్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com